ఆంధ్ర స్థల వివిధవ్యాసానుబంధం

మడకసిర-రాయలసీమ సుందరోద్యాన సీమ

శ్రీ
ఎస్. వరదరాజు,
బి. ఎస్‌సి., బి. టి.

లంకలో ఒక సింహగిరి వుంది. దానిని నేడు "సిగిరియా" అంటారు సింహం పోరిక వుండడాన్నిబట్టి దానికాపేరు వచ్చిందట. ఇలాటి 'సింహగిరే'మనకూ ఒకటుంది కాని మన 'సింహగిరికి' ఆపేరు ప్రచారంలో లేదు. దానంత ప్రాచీన చరిత్రకూడ దీనికి లేదు. ఇది అనంతపురంజిల్లా మడకశిర కొండ, ఆంధ్రదేశం నిర్వృతి దిక్కు-పరిహద్దు కొన

సింహం తన రెండు ముందు కాళ్ళు బాచి వాటిపై తలఆనించి పండుకున్నట్లు ఉంటుంది ఈమడకసిర కొండనుచూస్తే. ఈ పొగనునుచూచేకాబోలు పాతకాలపు పాలిగార్లు దీనిపై కోటను కట్టించి గిరిదుర్గనాయకులైనారు.

మడకసిర, మడకసిర తాలూకా కేంద్రపట్టణం. ఈ తాలూకా చాల సారవంతమైంది అనంతపురం జిల్లాలోని తాలూకా లన్నిటిలోను ఇది చిన్నది. దీని విస్తీర్ణం 439 చదరపు మైళ్ళు మాత్రమే. ఈ తాలూకాను కొండలపరుచు రెండుగా భాగిస్తుంది. తూర్పు భాగం కొండల పరుపుపై కురిసే వాన నీరు పెన్నేరులో, పశ్చిమభాగం నీరు హగరిలోకలుస్తాయి. ఈ తాలూకాలో పూర్వం ఎంతో నీటి సౌకర్యం వుండేది వర్షం చేలతో, పోక, కొబ్బరి తోటలతో ఎంతో అందంగా వుండేదని, 143 చెరువులు, 102 వాగులు 2,500 పెద్దబావులు వుండేవని కనుకనే "గార్డెన్ ఆఫ్ ది డిస్ట్రిక్టు" (జిల్లాకంతా నందనవనం) అనేవారని జాన్ కెల్సన్ (1872) బళ్ళారిజిల్లా గెజెటీర్‌లో వ్రాశారు 1907 నుంచి వరుసగా అనావృష్టితో తాలూకా చాల బీదదయింది పోకతోటలు, కొబ్బరితోటలు తగ్గిపోయాయి. చెరువుల్లో నీళ్లుంటే బావుల్లోను నీళ్లుండేవి. 1923 నుంచి ఈ రెండూ ఎండిపోయాయి. తాలూకాకు శాశ్వతంగా తిండి పెరుగుతూ, అన్యప్రాంతాలకు ఎగుమతి అవుతున్న, 'డ్రువప్రైల్లు'—పోక, కొబ్బరికూడ ఎండిపోయాయి.

మడకసిర పట్టణం ముందుపేరు మడకవల్లి,

మడకసిర కొండమీదినుంచి కోట కిందిభాగాల, రమణీయారామాల దృశ్యం

కట్టించారనే ధ్వనిలో దీనికి మడక-సీరా, మడకసిర అనే వ్యవహారం వచ్చిందంటారు

మడకసిర కొండకు రెండుదారులున్నాయి కోట దక్షిణాన ఒకటి, ఉత్తరంగా వున్న కొండలవరుసమీదుగా అమరాపురం రోడ్డులో రెండవది.

ఈ కొండ శిఖరం అనంతపురంజిల్లాలోని ఎత్తైనశిఖరాలలో నాల్గవది ఈ శిఖరంకొనలో ఒక చిన్న మండపం నిర్మించబడింది. దీనిని "సింగీమాతి" అని అంటారు. 'సింహముఖం' అన్నమాట కోట ఊరును, కొండ ముందు భాగాన్ని పూర్తిగా చుట్టివేస్తుంది కొండ పశ్చిమదిక్కున-వెనుక-దాలనిటారుగావున్నందున ఎవరూ ఎక్కలేరు పూరిచుట్టు,కోటలెలవల అగడ్తవుండేది. దానిని 1872లో పూడ్చివేశారు. కొండఎక్కిన నలువైపులా చూపు పారిస్తే కలిగే ఆనందం-కనిపించే రమణీయ ప్రకృతి చెప్ప తరంకాదు కనుచూపుమేరలో పచ్చనిలోయలూ, చెట్టూ చేమా తప్ప, రాయల సీమ జీవం తంపుకైనా రాదు.

కొండపక్కి శిఖరంమీది కోటలో ప్రవేశించగానే మొదట ఒక పిటి 'దొణ' (పిటి చెలమ) కనిపిస్తుంది. ఎంతటి కరువు కాలంలోనైనా ఇది ఐదారువేల నైనికులకు ఆరేడు నెలలవరకు నీరు నరపరా చేయగలపాటిదని పెద్దలంటారు. దానికి ఉత్తరానవున్న ద్వారంగుండా మరొక అవరణలోకి వెళ్లాలి అక్కడ దాదాపు రెండు వేలమంది సైనికులు విడిది చేయవచ్చు. ఈ కోట అవస్కాలంలో రక్షణకోసం నీటివసరు చూచి నెలకొల్పబడిందే కాని, శాశ్వతంగా వుండడానికి కాదు గనుక, కోటలో భవనాలేమీ లేవు. 'దొణ'కు దక్షిణంగా పొట్టి స్తంభంవంటి గచ్చు దిమ్మె వుంది దాని లోపల నేతిని దాచేవారట రాత్రి దివిటీల కోసం నేయి, నూనె ఈ ప్రదేశంలో భద్రపరిచే వారేమో? దాని చిహ్నంగా ఆ దిమ్మె మిగిలివుంటుంది కొండ ఎక్కేటప్పుడు సగం ఎక్కినతర్వాత ఎదమవైపున రెండు పెద్ద దిగుడుబావుల లాంటివి దాదాపు ఇరవై మెట్లై అడుగుల లోతువి వున్నాయి. వీటిలో యుద్ధవైదీంను రెక్కలు విరిచికట్టి దించేవారట. కాలకృత్యాలకు మాత్రం పైకి లాగేవారు.

ఈ కోట కట్టించినవారు హిరేఒడయరు. ఈయన విజయనగర చక్రవర్తుల సామంతుడు. ఈయనవద్ద 1000 మంది సైనికులుండేవారు. యుద్ధకాలంలో తమకు సహాయం చేయడానికి విజయనగర చక్రవర్తులు హిరే ఒడయరుకు 12 గ్రామాలు జాగీరిచ్చారు ఇది తర్వాత చిత్రదుర్గం తాలూకాలో లక్ష పగోడాల శిస్తు ఇచ్చే షరతుపై చెర్చివేయబడింది విజయనగర రాజ్యపతనం తర్వాత మడకసిర కోట 17 వ శతాబ్దంలో బీజాపూర్ సుల్తాన్



కొండమీదికోట మహాద్వారం

అధీనమైంది. సుల్తాన్ మడకశిర, రత్నగిరి (ఈ తాలూకాలోని మరొక గొప్ప కోట) కోటలను తన అధీనంలో కొంతకాలం పెట్టుకుని మడకసిరను తిరిగి ఒడయరు వంశం వారికి ఇచ్చి వేశారు.

ఇంతలో ఇటు బ్రిటిష్ వారికి, అటు మైసూరు రాజైన హైదరాలికి పక్కలో బల్లమైన గుత్తికోటదొర, మహా పీడకుడు మురారిరావు హైదరాలీపై దెబ్బతీయడంకోసం దినిని 1741 లో పట్టుకుని 8,000 రూపాయల "చౌత్" విధించాడు కొంతకాలం—28 సంవత్సరాలు ఇది మురారిరావు సామంత గిరిదుర్గంగా వుండి మురారిరావు తండ్రి సిద్దోజీరావు సమాధి పాత



రైల్వేలో 54 ఏండ్లు పనిచేసిన కాశీరామ్ హాంగర్‌కు రైల్వే శతవార్షికోత్సవం సందర్భంగా విక్టోరియా టెర్మినస్‌లో జరిగిన సభలో బొంబాయి గవర్నర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ పతకం బహూకరించినప్పటి ఫొటో

బాలూకాకోటు ఎదుటవుంది. 1762 లో హైదరు విజృంభించి దీనిని స్వాధీన పరచుకుని 15 వేల రూపాయలు పేష్కష్ ఇవ్వాలని పాశేగారును ఆజ్ఞాపించాడు మరల ఇది రెండు సార్లు మురారిరావు హైదరాలీల చేతులు మారి 1.176 లో హైదరుకు దక్కింది. హైదరు పాశెగారును, ఆయన కుమారుడు ఐదుగురిని బైదుచేసి శ్రీరంగపట్టణానికి పంపించాడు.

1792 లో ఇంగ్లీషువారు శ్రీరంగపట్టణాన్ని జయించినప్పుడు పాశెగారు మొదటికుమారిని విడుదల చేశారు. ఆయన రత్నగిరికి వచ్చి కోటను స్వాధీనం చేసుకున్నాడు కాని హైదరు కుమారుడు టిప్పుసుల్తాన్ ఆయనను తరిమివేశాడు సంవత్సరం తర్వాత ఆయన సంతులేకుండా మరణించాడు ఆయన తమ్ములను నలుగురిని టిప్పు ఉరితీయించాడట అంతటితో ఆ వంశం అంతరించింది 1799 వరకు ఈ కోట మైసూరురాజ్యం కిందనే వుంది. తర్వాత ఇది బళ్లారిజిల్లాలో భాగంగా వుంది. బళ్లారి పునర్విభజనలో అనంతపురం జిల్లాలో చేర్చబడింది

మడకసిర నేడు మేజరు పంచాయితీ పట్టణం. జనసంఖ్య 7,000 లోకలబోర్డు ఆస్పత్రి, హైస్కూలు, వున్నాయి. వేరుశెనగ, నీకాయ ఎగుమతి కేంద్రం. గాజులు కూడ తయారుచేస్తారు.

పట్టణంలో రెండు చక్కని దేవాలయాలున్నాయి ఒకటి వెంకటరమణస్వామి దేవాలయం. దీనిని మురారిరావు మంత్రి కట్టించాడట ఈ మంత్రికి కళ్ళు పోయాయట వెంకటరమణస్వామికి కోవెలకట్టిస్తే కళ్ళు వస్తాయని స్వప్నంకాగా, దాని ప్రకారం చేసి, తిరిగి చూపు పొందాడట రెండవది చోళరాజులు కట్టించిన గుడి దీనిలో పెద్ద ఏడడుగుల చదరపు రాతిబండమీద యుద్ధరంగ శిల్పం చెక్కబడింది. ధనుస్సు పట్టుకున్న విగ్రహం చోళరాజుది. ఈ చోళరాజు ఎవరినో హత్యచేసిన పాపం పోగొట్టుకొనడానికి ఈ గుడి కట్టించి, పూరి చెరువు త్రవ్వించాడు. చెరువు తూమువద్ద, రాళ్ళవద్ద వీరుల విగ్రహాలున్నాయి

తాలూకాలోని మరికొన్ని ముఖ్యస్థలాలు

ఈ తాలూకాలో మరికొన్ని ముఖ్యస్థలాలు, రత్నగిరి, అగళి, అమరాపురం, హేమావతి, కొటగర్లపల్లి.

(మిగతా 7 వ పేజీలో)



రైల్వేలు శత వార్షికోత్సవం చేసుకొంటున్నా, మన దేశంలో ఇంకా కొందరికి రైళ్ళను గురించి చిత్రమైన అభిప్రాయాలే వున్నాయి

దుర్దినం: సుదినం

రచన
ఓగేటి. శివరామకృష్ణ

ప్రసాదరావు నిద్రలేస్తూ చేతిమీద, మరో చేతివ్రేలితో ముమ్మారు యిష్టదైవం పేరు వ్రాసుకు, కళ్ళకద్దుకు, లేస్తూ పరధ్యానంలో పడి హఠాత్తుగా అద్దం వైపు చూసి, దానిలో తన ప్రతిబింబం చూసుకొన్నాడు చూసుకొనటం యేమిటి వెంటనే నా మొఖం నేనే చూసుకొన్నాను. ఏదో మూడింది ఈ నాడు అనుకొన్నాడు

ప్రసాదరావు నిద్రలేచి, కాలకృత్యాలు లేవో తీర్చుకున్నాడన్న మాటేగాని, దృష్టిమాత్రం అద్దంలోని, తన బింబం మీదనే ఉంది తన ముఖం తాను చూసుకొన్నాడు కాబట్టి, యేదో మూడుతుందని, తనకు నష్టం సంభవించుతుందనీ ఆతడూహించాడు. ఆ వుద్వేగంవల్లనే, ఆదినానికి మరియొక కదలగూడదనే తీర్మానానికి వచ్చాడాయన.

కాఫీ త్రాగి, పడక కుర్చీలో పండుకొని, కళ్ళమూసుకు యేమో ఆలోచిస్తూంటే, ఆయన భార్యామణి యేమండీ యింకా పడుకొన్నే వున్నారా? అంబూ వచ్చింది అప్పుడు కాలం ఉదయం తొమ్మిది గంటల చిల్లర

తన ముఖం తాను చూసుకొన్నందుకు. ఆయన యెంతో బాధపడుతూవుంటే, ఆవిడ వచ్చి ఆలాగడగటం కోపం తెప్పించింది.

"పడుకొనక యేం చేయాలి?-"కోపంగా అన్నాడు ప్రసాదరావు:

శుభమా అని-వాళ్ళతో తాంబూలాలు పుచ్చుకొనటానికి వెళ్ళ విర్జయించుకోట మేమిటి- అలా పడుక్కోట మేమిటి!" అందావిడ:

"ఈ దినం యెక్కడకూ వెళ్ళేదిలేదు!"

"ఏం"

"ఏంలేదు"

"నిన్ననే కరండి ఈ వేళ మంచిది తాంబూలాలు పుచ్చుకు వస్తామన్నారు"అంది భార్య:

"ఇదివరకు మంచిది ఈవేళ చెడ్డది!"

"పంచాంగంలో ఒక వివరంగా ఉంటుంది గాని, అలా నిముష నిముషానికీ మారిపోతుంది టండీ' ఆవిడ సాగదీస్తూ అంది "

'ప్రస్తుతం నాకు పంచాంగంలో నిమిత్తం లేదు. ఈ దినానికి వెళ్ళదలచుకోలేదు'

'ఏం' అవిడ తిరిగి మొదటికి వచ్చినట్లుగా అంది:

'నా కార్థం'—కోపంతో అన్నాడు ప్రసాదరావు:

శుభమా-అని పెళ్ళి తాంబూలం పుచ్చుకోటానికి వెళ్ళటం యేమిటి కార్థాలు, మానికాలు మాట్లార్థం యేమిటి!? ఆవిడ గూడా కోపంతోనే అంది:

"అనవసరంగా వాగక, నోరు మూసుకు పో!"

"మీకు అసలు యేం తెల్సిందీ చెప్పేదాకా నే కదలి వెళ్ళదలచలేదు!' కల్పిత శాంతం చింకబోస్తూ అన్నాడు ప్రసాదరావు; "నే నీవేళకు వెళ్ళదలచలేదు మరి నన్ను చంపకవెళ్ళి పని చూచుకో!"

"ఎందుకనే నే అడుగుతూంట!"

"నా కీవేళ వెళ్ళటం మంచిదిగా తోచటం లేదు"

"నిన్న మీరేగా మంచిదన్నారు!"-ఆవిడ తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళన్నట్లుగా విషయం తేల్చుకు మరీ ముందుకు నడవాలనే ధోరణితో మాట్లాడుతోంది.

ప్రసాదరావు ఉస్సురనుకొన్నాడు. ఏదో సవ్యంగా జవాబు చెబితేగాని యీ గ్రహం తన్ను వదలి వెళ్ళదనుకొన్నాడాయన. ఆ సమయంలో అర్థాంగిగూడా ఆయనకు గ్రహంతో సమానమయింది.

"నిన్నను మంచిదే అన్నాను ఈ వేళ మంచిదే గూడా, బయలుదేరుదామనే అనుకొన్నాను కాని బయలుదేరేలేదు! బయలుదేరదోను-"

"ఎందువల్ల?"

"శకునం మంచిది కాలేదు!"

"శకునం యేమిటండీ" ఆమె వెర్రి నవ్వు నవ్వుతూ అంది

తన్ను అసలే భార్యి లోకువకట్టింది, పైగా తన మనస్సులోని సంగతి బయట పడేస్తే మరింత లోకువకట్టుండనే ఉద్దేశంతో, దాన్ని, దాచుదామనే తలంపుతో యేదో చెప్పబోయాడు.

"అదికాదే శకునమే!" నిద్రనుంచి లేవటంతోటే మంచి శకునం అవనేదే!

"ప్రయాణమయ్యేటప్పుడు శకునం గానంది ఇప్పుడేం శకునం అంటీ.'"

"నే లేచినప్పుడు మంచి శకునం అప్పలేదు"

ఆవిడ ఎంచుకుంటూ ఉన్నవి వయస్సువస్తున్న కొద్దీ దాచ్తాలు మీదమీదుతున్నాయన్నమాట.' శకునం" అంటూ యేదో తాను మాత్రంగా పెట్టాను, బయలుదేరి వెళ్ళి కుర్చీలోంచి ప్రసాదరావు లేవటం, భార్యను మంచం ముట్టుకోవద్దనటం, లోపలికి వచ్చిన పోస్టు జవాన్ని హడావిడి పర్చాయి. తోడుగా, విన్న వాళ్ళ మాటలు గూడా అర్థంగాని పరిస్థితుల్లో ఉన్నాయి అతడు తెల్లబోయి, యేం చెప్పకుండా నిల్చుండిపోయాడు.

"ఏం?"—ప్రసాదరావు వెలవెలబోతున్న కళోరంగా మాత్రం అడిగాడు:

పోస్టుమాన్ జేజారయిపోయాడు: "టెలిగ్రాం మ..)—అతడింకా యేమో చెప్పబోతుంటే.

"అయిందీ-చెప్పలేదూ దుర్దినం అని. ఎవరో టపాయిస్తేగారు; బయటకురా ఈ... ఏమిటి నాయనా అందుకే నే చెప్పాను ... దుర్దినం అని ప్రొద్దున్నే తేలిపోయిందిగా.... ఈ, యేమిటది."

"అది కాదుసార్... టెలిగ్రాం మనియార్డరు"

"నాకా... .,—ఆశ్చర్యబోతూ ప్రసాదరావన్నాడు ...

"అవునుసార్—మర్యాదపడు

"టెలిగ్రాం మనియార్డర్ "-ఆదుర్దాతో పుచ్చుకు చదివి "యేడు వందల రూపాయిలు బేష్ ఇలప్రైటెడ్ వీక్లీ బహుమానం అనుకోకుండా వచ్చిందే" అనికడకు విచ్చిమాని: "ఇంకనేం. మొన్నటి అయిదు వందల రూపాయల దావా. మన పక్షం అయిందట. వెరి గుడ్ న్యూస్."—అని, మనియార్డరు పుచ్చుకొని, ఒక అయిదురూపాయల నోటు పోస్టు మ్యాను కిచ్చి పాగ సంపాడు:

"ఏమిటండీ!"

"రెండు శుభవార్తలు. వకట్లో ఏడు వందల బహుమతి; నెగ్గదనుకొన్న దావా గెలుపు"—ఆనందంతో అన్నాడు ప్రసాదరావు "లేచిన వేళ విశేషం అటువంటిది" అని భార్య అనటం తడవుగా "అవు నవునని"—తిరిగి యెందుకో చిన్నబుచ్చుకొన్నాడాయన: "మీ ముఖం యెంత మంచిదో చూశారా! చూసుకోటంవల్ల ఎలా కలసి వచ్చిందో!"—

"నోరు ముయ్యి అది నా మొఖంవల్ల కాదు."

"అంతా మీ ముఖంవల్లనే ఈవేళ అన్నీ శుభాలే! మన అవు ఫస్టు క్లాసు గిత్తదూడ పెట్టింది; ఆ సంగతి మీతో చెబుదామనే వచ్చాను, నా మాటవిని బయలుదేరివెళ్ళండి"

"ఉహూ!"

"ఇన్ని శుభాలు జరగ్గా మీకు యింకా యెందుకా పట్టుదల!"

"పట్టుదలేముంది! ఈ దినం యిల్లు కదల దల్చలేదురే!"

"బాగుందండి వాళ్ల మీరువస్తారనిఎన్నో ఏర్పాట్లు చేసుకొని ఉంటుంటారు!"

"చేసుకుంటే చేసుకోనీ"

"నా మాట విని వెళ్ళండీ! మంచిరోజు విడువ యెందుకు పాడుచేస్తారు!

"నీకు చెప్పేదేదో యిది వరకే చెప్పటం జరిగింది! నన్నుమరి నిర్బంధించకేభామా!"

"బాగుందండీ పీకోపం వచ్చి, వాళ్ళు రాలేదను కుంటారో పరాయి సంబంధం కనుకనా. ఇంకా మంచీ చెడ్డా చూసుకోటానికి మేనమామను. మేనత్త బిడ్డలు. పుట్టినప్పటినుంచీ అనుకొంటున్న దేగా ఏదో లాంఛనానికి వెళ్ళి ఆ మాట కాస్తా అనేస్తే తీరిపోతుంది!"

"మరి వాగితే పళ్ళు రాలుతాయ్ ఇది దుర్దినం —మాట్లాడితే యితర విషయాలతో మాట్లాడు, అబ్బాయి పెళ్ళి సంగతి మాత్రం మాట్లాడటానికి వీల్లేదు. ఈ దినం నేయిల్లుకదలదల్చ లేదుకూడాను-తెల్సిందా!"

"మొండిబుద్ధి! తనకుతోచిందేదో అంతే! వాళ్ళక్కడ ఎంత కంగారుపడతారో!"

"పడితే పడనీ! నే లేచినవేళ అలాంటిది వాళ్ళతో కనీసం యోగక్షేమం చెయ్యటానికి గూడా నే అంగీకరించను"-"

"బాగుంది!"

"ఇక వాగుడు కట్టిపెట్టి వంట సంగతి చూడు!"

"మీకు బయలుదేరి వెడతారని, అత్తిపరు వేసుకున్నాను మళ్ళా మీకు అన్నం వండాలి!"

"వండాల్సివస్తే వండు!"

"అక్కడ మీకోసం వంటకత్య పరమన్నాలతో భోజనం తయారై ఉంటుంది"

"నోరు మూసుకుపో అవతలికి!

"మీబుద్ధి అంతే!" అంటూ విసుక్కుంటూ వెళ్ళిం దావిడ!

"బ్రతికినూరా! ఇది దళమగ్రహం- పట్టుకుంటే వదలదు!' అనుకొని, డబ్బుబీరువాలో దాచి వచ్చాడు ప్రసాదరావు!

వచ్చాడి మెయిలు భోజనంచేసి, యిల్లుకదిలితే యేంప్రమాద మొస్తుందోఅని, యింట్లోనే హుషారుండిపోయాడు ప్రసాదరావు సాయంత్రం నాలుగున్నర గంటలవరకూ! ఇదివరకు విర్జయించుకొన్న ప్రకారం, ఆదినం అయిదు గంటలన్నరకు తనకుమారుడ్ని తనభావమరిది కూతురికిచ్చి వివాహంచేసే తలంపుతో తాంబూలాలిచ్చుకుందామనుకున్నారు. కావలసిన సంబంధం అయినా, కట్నం కానుకల విషయం దగ్గిరనుంచీ యిదివరకే నిర్ణయం చేసుకోటం జరిగిపోయింది. ఏదో లాంఛన ప్రాయంగా, వంశంయొక్క ఆచారాన్నుపరించి తాంబూలాలిచ్చుకోవటం తర్వాయిగా! ఆ తాంబూలాలిచ్చుకోవలసినరోజునే వచ్చింది ప్రసాదరావుకు ఈ దుర్దినం. భార్య యెంత వేరించినా, బయలుదేరలేదు పరికదా—బయటికివస్తే, ఏం ప్రమాదం సంభవిస్తుందో అనే భయంతో యింటివద్దనే కూర్చుండిపోయాడు.

అయితే, ప్రసాదరావు ఉద్దేశం, ఆవతల వాళ్ళకేం తెలుస్తుంది, అనుకొన్నట్లుగా రాకపోయేసరికి, మంచిసమయంలో తాంబూలాలిచ్చుకోవాలనే తలంపుతో వాళ్ళే బయలుదేరి వచ్చారు. వాళ్ళను చూసిగూడా పల్కరించవలయినా, పల్కరించకుండా, మూతి బిగించుకు కూర్చున్నాడు ప్రసాదరావు:

ఎలాగయినా ఆడపెళ్ళి వాడుగదా! అణిగి మణిగి ఉండాలికదా అందులోనూ బావగారికి, ఆగ్రహం వచ్చిందని, తాము భావిస్తున్నారుకదా, అందువల్ల, అవటోయే విద్యుక్తుడు క్షేమ సమాచారా లడగటం జరిపారు.

కాని ప్రసాదరావు మాట్లాడితేగా!

ఇంతలో ప్రసాదరావుభార్య అక్కడకొచ్చి వాళ్ళనుచూచి, పల్కరించి యేమో సంగతులు చెప్పబోయింది.

'ఛీ' నోరుముయ్యి. వాళ్ళతో నువ్వేం మాట్లాడటానికి వీల్లేదు! అన్నాడు బిగ్గరగా ప్రసాదరావు. భార్యనోరు నొక్కుకుపోయింది వియ్యంకుడు, విషయం తెలియక తెల్లబోయాడు. ఆయనకళ్ళ వీళ్లుగూడా తిరిగాయి.

'బావగారూ నే నేమయినా తప్పుజరిగితే క్షమించండీ!'

ప్రసాదరావు మాట్లాడితేగా!

"కలనివస్తున్న సంబంధం. ఎటువంటి లోటులున్నా 'సర్దుకుపోతూండాలి. అయినా ఎటు ఏమైనావుంటే చెబితే సర్దుకుపోటానికి నే సిద్ధంగా వున్నామగా!"

"నిన్నటివరకూ యెంతో ఆప్యాయంగా మాట్లాడిన వీకు యిలాంటిబుద్ధి యెందుకు పట్టిందో తెలియకుండా ఉంది. బావా!"

"దుర్దినం" ప్రసాదరావే ఎలాగో అంత మాత్రం అన్నాడు:

అవతల వియ్యంకుడూ, ఆయనతో వచ్చిన పురోహితుడూ తెల్లబోయారు.

"నా మీద కంత ఆగ్రహం యెందుకు బావా ముహూర్తంవేళ సమీపిస్తోంది ...

వీ యేం కావాలన్న యివ్వడానికి సిద్ధం...."

"బాబూ. మీ వుద్దేశ మేమో చెప్పండి.... కావలసిన బందువులు అలా యెదమొఖం పెట్టుకోటం మంచిదికాదు!"

"అసలు యేం తెలియకుండా ఉంది... మా చెల్లెల్నిగూడా మాట్లాడవద్దన్నావ్. అక్కడ నువ్వు వస్తావని యెన్నో యేర్పాట్లు చేశాను. ప్రొద్దుటనుంచి నా హృదయం ఏలా కోలిస్తోందో వీకేంతెల్సుబావా!—కళ్ళనీరు కారుస్తున్నాడాయన:

ప్రసాదరావు మాట్లాడకుండా గోడ గడియారం వంక చూస్తున్నారు ఐదు గంటల ఇరవైఐదు నిముషాలయింది. అంతా సవ్యంగా జరిగివుంటే మరి అయిదు నిముషాల్లో తాంబూలా లిచ్చుకోవలసివుంది ....

'ఉయిం దగ్గరపడిందిబావా తాంబూలం పుచ్చుకో బావా:

ఆతల్లో వక్కలుపెట్టి తాంబూలమివ్వ సిద్ధపడ్తున్నాడా వియ్యంకుడు:

'మీకేంకావాలి బావా: మరెన్నివేళ కావాలి:—పురోహితుడన్నాడు:

'మూడువేలిస్తానన్నాను; మరో వెయ్యి గూడా యిస్తా!'

"..."

"అయిదువేలూ పూర్తి చేస్తా బావా.... ఇకయిన కనికరించుబావా."

" ..."ప్రసాదరావు ఒక్క నవ్వు నవ్వాడు; అది వాళ్ళు మరోవిధంగా అర్థం చేసుకొన్నారు.

"అది కాదండీ. అయిదువేల మాటవద హొద్దు, అన్నాడు పురోహితుడు:

"ఆ ఆదేబావా."

ప్రసాదరావు గడియారం వంకచూశారు. మరో నిముషం వుంది అయిం..

"ఏం మాట్లాడవేం బావా?

"ఏమిటా సెంకితనం:" అన గారి ఆవేదన చూడలేక కొంచెం కంఠం పువయోగించింది యింటియిల్లాలు: "ఏమిటండీ ఆ మూగతనం" అని ప్రసాదరావుభార్య వయివు చూశారు;

ఆమె తిరిగి అంది ఏమిటో అర్థంగాని మాయదారి "దుర్దినం." ప్రొద్దుటనుంచి అన్నీ శుభాలే. కాని మీకు దుర్దినం.. సరిగా సమయమైంది ఈ తాంబూలం పుచ్చుకోండి!"అని.

ప్రసాదరావు భార్యవైపు వకమారు చూసి, గడియారం అర్థ గంట కొట్టడంతోటే, సుందరోనంతో ఎదురుగా నిల్చిన వియ్యంకుడి దగ్గరనుంచి తాంబూలం పుచ్చుకొన్నాడు

"అమ్మయ్య బరువు తగ్గించావు బావా!" అన్నాడు వియ్యంకుడు:

"ఆతికాదురా మీ బావగారు దుర్దినం పేరుతో నీ పిల్లనుండి మరో రెండు వేల మాట ఎదహోల్లు గుంజారు అందావిడ:

"దుర్దినం అని ఎవరన్నారు సుదినం—ఈవేళ అన్నీ శుభాలే ."అన్నారు ప్రసాదరావు వియ్యంకుడివంక చూస్తూ

అవును అందుకనే. నిండు వందల భోజనం బరులు, చింతకాయ పచ్చడి భోజనం లభించింది—ఏమయినా మీ మొఖం మీకు మంచిదన్న మాటేగా? అంది భార్య:

"నా మొఖమేమిటి నీ మొఖం నే రేస్తూ నా యిష్ట దైవంపేర ముమ్మారు వ్రాసుకొన్నాను ఇదంతా ఆయన వలన అన్నారు ప్రసాదరావు నవ్వుతూ:

అతికాకులకు అర్థంకాక తెల్లబోతూంటే, భార్యమాత్రం నవ్వుతూ "అయితే ఏయోజకత్వం ఉంటే సుదినం; లేకపోతే దుర్దినం అంటేనా"—అంది.

ధనబాద్, ఏప్రిల్ 18—మే నెల రెండవ వారంలో ఒకరోజు సమ్మె చేయవలసిందని కోరబానికి ఇండియన్ నేషనల్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ నేడు విశ్వయించింది.

సజీవ క్లోరోఫిల్ గల అద్భుత క్రొత్త టూత్‌పేస్ట్
కోలినాస్‌తో
Active
Kolynos TOOTHPASTE with CHLOROPHYLL
లోజంతా శ్వాస దుర్గంధమును పోగొట్టుడు...దంత క్షయమును, సామాన్య చిగుళ్ల బాధలను అపుడు
క్లోరోఫిల్ యొక్క పెద్ద విజయం
కోలినాస్‌దే "మార్కెట్‌లో అగ్రస్థానం"
అని 10 నిండు 8 మంది పేర్సనెల్ చెబుతున్నారు
మీరు యింకా క్లోరోఫిల్‌ను వాడ వారంభించ లేదా?
భారత దేశంలో వచ్చిన కొద్ది వారములోనే ఎక్కువ ఎక్కువకేమంది జనులు సజీవ (యాక్టివ్) క్లోరోఫిల్‌గల "కోలినాస్" టూత్‌పేస్టును కొంటున్నారు ఈ ప్రత్యేకపిద్దమైన అద్భుత అసువత్వ పదార్థము శ్వాస దుర్గంధములను అపును, చిగుళ్ల జబ్బులను నయము చేయును, దంత క్షయమును అపుటలో సహకరించును
ఈ అద్భుత క్లోరోఫిల్ మీ నోటిలో పనిచేయుటకుగాను దానిని వాడి, పొగాకు చిగుళ్ల బాధలను నయంచేయుటలోను దుర్గంధమును పోగొట్టుటలోను దీనికిగల విశేష శక్తినలని ప్రయోజనమును పొందండి అమెరికాను అటుంబములో వాడుక వల్ల ఈ పరిశమలు రుజువైనవి సజీవ క్లోరోఫిల్‌గల 'కోలినాస్'ను నేడే వాడ వారంభించుడు!
2000 అమెరికన్ దంతరోగులు క్లోరోఫిల్ యొక్క సత్ఫలితములను నిరూపించుచున్నారు.
నాలుగు సంవత్సరముల పరిశోధన, 2000 అమెరికన్ దంత రోగులపై యింతకుముందెన్నడు జరుపబడని అత్యంత పెద్ద పరిశీలనవల్ల రుజువైనదేమంటే, క్లోరోఫిల్ గల టెంటర్‌క్రీమ
చిగుళ్ల పాహాన్య జబ్బులన్నిటిని అరికట్టును. నోటి దుర్గంధమలను ఒక రోజంతా లేకుండా చేయును. దంత క్షయ క్రిములను అమోఘంగా నాశనంచేయును
మీ దంతవైద్యుడు యీ పరిశమలను నిర్ధారణచేయును
* సజీవ క్లోరోఫిల్ అంటే ఏమిటి?
క్లోరోఫిల్ అనేది మొక్కలను నవనవనగా అవువత్వగా ఉంచే పదార్థము అది మీ శరీరమునకు ఉపయోగపడుటకు ముందు ఒక కాస్త్రీయ పద్ధతితో అది నీళ్లలో తరగ గల్గునట్లు చేయుబడాలి అట్టు క్రమ పరుపబడిన తరువాత అది సజీవ క్లోరోఫిల్ అని పిలవబడుతుంది క్రొత్త కోలినాస్ టూత్‌పేస్టు అంత అద్భుతంగా పని చేయుటకు యీ పదార్థమే కారణం
పొడి బ్రష్ మీద అరంగుళమే రాయండి
బొంబాయిలో తయారుచేయువారు
ఆస్ట్రేలియా పరిశోధకులు లి మ్యాగ్నెటిక్ హౌస్ కెనార్ రోడ్డు, బొంబాయి!
బ్రేస్ మార్కు సొంతదారు
సైన్ బోర్డు పాక్కారి కంపెనీ, న్యూయార్క్, న్యూ జెర్సీ, యు. ఎస్. ఏ
ఒక విశేషము నుంచి
బొంబాయి: ప్రత్యేకమైన అద్భుత అకువత్వ మందు భారత దేశంలో మొట్టమొదటగా ప్రవేశపెట్టబడిన, క్లోరోఫిల్‌గల కోలినాస్, బొంబాయి మార్కెట్‌లో మొదటుపుట్టినవెంటనే ప్రవేశించి దానిని పూర్తిగా వశం చేసుకుంటుని పేర్సనెల్‌తో చేసిన సంప్రదింపులవల్ల తెలుస్తోంది. ఏ యితర టూత్‌పేస్టు కన్నా క్లోరోఫిల్ గల కోలినాస్‌నే ఎక్కువగా అమ్మినామని పేర్సనెల్‌లో 10 నిండు 8 మంది నొక్కివక్కాణించుచున్నారు.
మొదటి పేర్సనెల్ చెప్పే దేమంటే: క్లోరోఫిల్‌గల కోలినాస్‌యొక్క అమ్మకము, క్లోరోఫిల్‌ను ప్రవేశపెట్టక పూర్వము ఏ యితర టూత్‌పేస్ట్ అమ్మకానికీ ఐదు రెట్లుగా ఉన్నది. ఇంతకు పూర్వము అగ్రస్థానమందున్న టూత్‌పేస్టుయొక్క అమ్మకమును పూర్వాన్ని దానితో మూడవ వంతునకు పరిహరించినది
ఒక పెద్ద డిపార్ట్‌మెంట్ స్టోర్‌లోని మరియొక పేర్సనెల్ యింకా ఎక్కువ గట్టిగా చెబుతున్నాడు "ప్రతిదాన క్లోరోఫిల్‌గల కోలినాస్ మాత్రమే కావలెనని కోరుతున్నారు. ఇతర టూత్‌పేస్టులకు గిరాకీ తగ్గింది "
బొంబాయిలో క్లోరోఫిల్‌ను ప్రవేశపెట్టిన ఒక నెలలోనే కోలినాస్ అమ్మకము మూడురెట్లకు పెరిగిందని అనుకొంటున్నారు ఇప్పటికాలంలోనే, యితర తయారుదార్లు అద్భుత విజయాన్ని పొందిన యీ టూత్‌పేస్టును అనుకరించుతారని అనుకొనవచ్చును
A 6641.